
# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 223 | హైదరాబాద్ | గురువారం 26-02-2026 | పేజీలు : 12 | వెల : 1.00

2లో

**ట్రంప్ 'సోలార్' బాంబ్..!**




## గాంధీ ఆసుపత్రిలో 'ఐవీఎఫ్' సక్సెస్..

### తొలి బిడ్డ జననం

2లో

- ఆసుపత్రి చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైందంటున్న వైద్యులు
- రూ.5 కోట్లు వెచ్చించి అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- నిరుపేదలకు అందుబాటులో ఖరీదైన సంతాన సాఫల్య చికిత్స

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం



2లో

## ఉగాది కానుకగా ఇందిరమ్మ ఇళ్లు..

### హైదరాబాద్ వాసుల కోసం సర్కార్ ప్రత్యేక ప్రణాళిక



2లో

- గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఏర్పాట్లు
- ఉగాదిలోగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించాలని లక్ష్యం
- సొంత స్థలం ఉన్న పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం
- మురికివాడల్లో మోడల్ కాలనీల నిర్మాణం.. 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి ప్లాన్
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3 లక్షల ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం

## ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు



2లో

- ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో మోదీకి స్వాగతం పలికిన నెతన్యాహు
- పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకోనున్న భారత్‌ఇజ్రాయెల్

## నాగర్‌కర్నూల్‌లో ఉద్రిక్తత..

### బాధితులతో కలిసి కేటీఆర్ ధర్నా



2లో




2లో

### ఏపీలో 24 గంటల పోస్టల్ సేవలు..

## ఇక రాత్రిపూట కూడా పార్శిల్ బుకింగ్

## బెల్ట్.. ఫుల్..!

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులు -గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు -షాపు పక్కనే సిట్టింగ్, సిండికేట్‌లు ఏర్పాటు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- నిద్రావస్థలో చోద్యం చూస్తున్న అబ్కారీశాఖ అధికారులు




(కనుకు రమేష్..)

**అశ్వాపురం /పినపాక /కరకగూడెం, ఫిబ్రవరి 25 (భారతశక్తి):** పినపాక నియోజకవర్గంలో విచ్చల విడిగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. బెల్ట్ షాపుల దందా మూడు బాటిళ్లు.. ఆరు గ్లాసులుగా తయారైంది. అబ్కారీశాఖ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల్లోని పచ్చని పల్లెల్లో ఇంటింటికి బెల్ట్ షాపు

తరువాయి 4లో

## ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం

- రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై ఆరా
- శ్రీకాకుళం డయేరియా బాధితుల్లో ఇద్దరికి సీరియస్
- మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సీఎంకు తెలిపిన అధికారులు



2లో

### పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

## ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన

- క్లస్టర్ల విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల గుర్తించామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలకు 'నైపుణ్యం' పోర్టల్
- పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల బలోపేతం

2లో

# ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

ఇజ్రాయెల్, ఫిబ్రవరి 25: భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్‌గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మోదీకి ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ఘనస్వాగతం పలికారు. 2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించడం విశేషం. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రేపు జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోదీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా 'నమస్తే.. షాలోమ్' అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. "మోదీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమే కాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధం" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.



## ట్రంప్ 'సోలార్' బాంబ్..!

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : ''అమెరికా ఫస్ట్'' నినాదంతో దూసుకుపోతున్న డొనాల్డ్ ట్రంప్, భారత వాణిజ్యాన్ని మరోసారి దెబ్బకొట్టారు. మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సోలార్ సెల్స్, ప్యానెల్స్ పై ఏకంగా 126 శాతం ప్రాథమిక డ్యూటీ విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో క్లీన్ ఎనర్జీ ధరలు పెరిగినా సరే, చైనా లేదా భారత్ వంటి దేశాల నుంచి దిగుమతులను తగ్గించి, స్థానిక తయారీని పెంచాలన్నదే ట్రంప్ మొండి పట్టుదలగా కనిపిస్తోంది.

**మూడు దేశాలపై కొత్త టారిఫ్ లు..**

భారత్ తో పాటు ఇండోనేసియా (86% నుంచి 143%), లావోస్ (81%) దేశాలపై కూడా ట్రంప్ ప్రభుత్వం ఈ భారాన్ని మోపింది. ఈ మూడు దేశాల నుంచి అమెరికాకు సుమారు 4.5 బిలియన్ డాలర్ల విలువైన సోలార్ ఉత్పత్తులు దిగుమతి అవుతున్నాయి. భారత ప్రభుత్వం తన సోలార్ పరిశ్రమలకు అడ్డగోలుగా సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికాలోని స్థానిక కంపెనీలు నష్టపోతున్నాయని వాణిజ్య శాఖ వాదిస్తోంది. అందుకే 'కౌంటర్ వైలింగ్ డ్యూటీ' పేరిట ఈ బాదుడు మొదలుపెట్టింది.

**సుప్రీం తీర్పును పక్కన పెట్టి..**

ట్రంప్ విధించిన సాధారణ సుంకాలను రద్దు చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా ''విదేశీ సబ్సిడీల'' సాకుతో కేవలం కొన్ని రంగాలనే లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

**భారత్ పై ప్రభావం..**

భారత్ ప్రస్తుతం అమెరికాకు సోలార్ ప్యానెల్స్ ఎగుమతి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ 126% డ్యూటీ వల్ల భారతీయ కంపెనీల ఉత్పత్తులు అమెరికాలో విపరీతంగా ప్రియం కానున్నాయి. దీనివల్ల ఆర్డర్లు తగ్గిపోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ఉగాది కానుకగా ఇందిరమ్మ ఇళ్లు..
## హైదరాబాద్ వాసుల కోసం సర్కార్ ప్రత్యేక ప్రణాళిక

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): హైదరాబాద్ నగరంలోని నిరుపేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోనూ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉగాది పండగలోపు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్ల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే చేపట్టి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశారు.

* **సొంత స్థలం ఉన్నవారికి తొలి ప్రాధాన్యం**

ప్రస్తుతం సొంత స్థలం ఉండి కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు నిర్మించుకోలేని పేదలకు తొలి విడతలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వీరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది. గ్రేటర్ పరిధిలో సుమారు 12 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రాథమిక పరిశీలనలో 18 వేల మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే, ఈ జాబితాను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, వారం రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయాలని భావిస్తున్నారు. ఆదాయ పరిమితి, భూ యాజమాన్య పత్రాలు, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

**బహుళ ప్రణాళికలతో ముందుకు**

మురికివాడల్లో నివసించే వారి కోసం "ఇందిరమ్మ మోడల్ కాలనీలు" నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగరానికి దూరంగా ఇళ్లు కేటాయిస్తే వారి జీవనోపాధి దెబ్బతింటుందనే ఉద్దేశంతో, వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే 5 నుంచి 10 అంతస్తుల భవనాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అవసరమైన స్థల సేకరణపై మంత్రులు ఇటీవల అధికారులతో చర్చించారు. వీటితో పాటు, నగరంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న 28 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా పేదలకు కేటాయించాలని నిర్ణయించారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా జోరుగా పనులు**

ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు వేగంగా సాగుతోంది. ప్రభుత్వం ఇప్పటివరకు 3 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, వారిలో 2.50 లక్షల మంది లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించారు. వచ్చే నెలాఖరు నాటికి లక్ష ఇళ్లను పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఏపీలో 24 గంటల పోస్టల్ సేవలు..
## ఇక రాత్రిపూట కూడా పార్శిల్ బుకింగ్

అమరావతి, ఫిబ్రవరి 25 (భారత శక్తి): ఏపీ ప్రజలకు తపాలా శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఇకపై 24 గంటలూ స్పీడ్ పోస్ట్, పార్శిల్ బుకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో రాత్రింబవళ్లు ఎప్పుడైనా పోస్టల్ సేవలను వినియోగించుకునే వెసులుబాటు ప్రజలకు కలిగింది. తొలి దశలో భాగంగా రాష్ట్రంలోని 11 ముఖ్య నగరాల్లో ఈ 24/7 సౌకర్యాన్ని ప్రారంభించారు. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు, గుంతకల్లు ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఈ సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. దీంతో అత్యవసరంగా పత్రాలు, వస్తువులు పంపాలనుకునే వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. కేవలం 24 గంటల సేవలే కాకుండా, మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నట్లు తపాలా శాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని 242 ప్రధాన పట్టణాల్లో ఉన్న పోస్టాఫీసుల పనివేళలను 1 నుంచి 2 గంటల పాటు పెంచినట్లు అధికారులు వివరించారు. ఇటీవలే ఐటీ 2.0 సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానం చేయడంతో పోస్టల్ సేవలు మరింత స్మార్ట్‌గా మారాయని, ఈ ఆధునికీకరణలో భాగంగానే తాజాగా ఈ సౌకర్యాలను విస్తరించినట్లు వారు పేర్కొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..
## ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన

అమరావతి, ఫిబ్రవరి 25 (భారత శక్తి): రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్ 6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమలతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలు సులభంగా కల్పించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక వినూత్న పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఈ పోర్టల్ పనిచేస్తుందని, దీని ద్వారా యువత తమ నైపుణ్యాలను స్వయంగా అంచనా వేసుకోవచ్చని, రెస్యూమ్ తయారు చేసుకోవచ్చని, ఆన్‌లైన్ కోర్సులు నేర్చుకోవచ్చని వివరించారు. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు కూడా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు నిర్వహించిన 1,587 జాబ్ మేళాల ద్వారా 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రపంచస్థాయి కార్మికులను తయారు చేసేందుకు న్యాక్‌ను 90 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
## శంతను నారాయణ్ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్ 2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## గాంధీ ఆసుపత్రిలో 'ఐవీఎఫ్' సక్సెస్.. తొలి బిడ్డ జననం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ పద్ధతి ద్వారా ఓ మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఐవీఎఫ్ సెంటర్‌లో చికిత్స పొందిన దంపతులకు సంతానం కలిగింది. గైనకాలజీ మరియు ఎంబ్రియాలజీ నిపుణుల బృందం పర్యవేక్షణలో ఈ ప్రసవం విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెల్లడించారు. తొలి ఐవీఎఫ్ బిడ్డ జననంతో గాంధీ ఆస్పత్రి వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ప్రైవేట్ ఫెర్టిలిటీ సెంటర్లలో లక్షలాది రూపాయలు ఖర్చయ్యే ఈ చికిత్సను ఇక్కడ పూర్తి ఉచితంగా అందించారు. ఖరీదైన సంతాన సాఫల్య చికిత్సను నిరుపేదలకు ఉచితంగా అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ విజయంతో నెరవేరింది.

**నిరుపేదలకు వరం..**

ఆర్థిక స్థోమత లేక సంతాన సాఫల్య చికిత్సకు దూరమవుతున్న వేలాది మంది దంపతులకు ఈ విజయం కొత్త ఆశలను చిగురింపజేసింది. ప్రభుత్వ రంగంలో ఇటువంటి అత్యాధునిక చికిత్స విజయవంతం కావడం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సాధించిన పెద్ద విజయంగా భావిస్తున్నారు. గాంధీ ఆస్పత్రిలోని ఈ సెంటర్‌లో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఎంబ్రియాలజీ ల్యాబ్, అడ్వాన్స్‌డ్ ఓటీలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

## నాగర్‌కర్నూల్‌లో ఉద్రిక్తత..
## బాధితులతో కలిసి కేటీఆర్ ధర్నా



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మరణించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇవాళ ఆయన నాగర్‌కర్నూల్‌లో పర్యటించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే... మల్లన్న జాతర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుల వివక్షతో చాకలి చంద్రకళ కుటుంబంపై దాడి చేశారని, ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రెండు నెలల చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఘటన తర్వాత పోలీసులు తమపైనే కేసు నమోదు చేయడంతో భయపడి గ్రామం విడిచి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నామని వారు తెలిపారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తదితర బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు".. అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం

అమరావతి, ఫిబ్రవరి 25 (భారత శక్తి): ప్రజారోగ్యం విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజమహేంద్రవరంలో కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళంలో డయేరియా బారిన పడి ప్రస్తుతం 76 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా క్లీన్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కాగా, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. పాల శాంపిల్స్ నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి.. వేగవంతమైన సేవలు అందిస్తాం: పొంగులేటి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

# ఐదుగురు నకిలీ డాక్టర్ల అరెస్ట్.. కంటి ఆసుపత్రుల ముసుగులో భారీ మోసం!

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో వైద్య రంగం ముసుగులో సాగుతున్న భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ఎటువంటి వైద్య అర్హతలు లేకపోయినా డాక్టర్లమంటూ చెలామణి అవుతూ, ప్రజల కంటి చూపుతో చెలగాటమాడుతున్న ఐదుగురు నకిలీ డాక్టర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఈ వివరాలను వెల్లడించారు.

*** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో బట్టబయలు**

గత కొద్దిరోజులుగా పట్టణంలోని పలు కంటి ఆసుపత్రులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఐదు ఆసుపత్రులలో పనిచేస్తున్న వ్యక్తులకు కనీస వైద్య అర్హతలు (MBBS/MS/Ophthalmology) లేవని తేలింది. కేవలం అనుభవంతో లేదా నకిలీ సర్టిఫికెట్లతో వీరు డాక్టర్లుగా కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించారు.



*** బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు**

నకిలీ డాక్టర్ల వైద్యం వల్ల నష్టపోయిన ఒక బాధిత మహిళతో పాటు, మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

*** డీఎస్పీ హెచ్చరిక: "ప్రజల ప్రాణాలతో ఆడితే కఠిన చర్యలు"**

ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ.. "అర్హత లేకుండా వైద్యం చేయడం నేరం. ఎవరైనా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదు. పట్టణంలోని ప్రతి ఆసుపత్రిలో పనిచేసే వైద్యుల అర్హతలను తనిఖీ చేస్తాం. ప్రజలు కూడా డాక్టర్ల వద్దకు వెళ్లే ముందు వారి అర్హతలను గమనించాలి" అని సూచించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అరెస్టులతో మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల్లో వణుకు మొదలైంది.

## తెలంగాణలో రెండురోజులు వానలే..!



తెలంగాణలో రెండురోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం సంగారెడ్డి, రంగారెడ్డి వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, సిద్దిపేట, వరంగల్, వనపర్తి, భువనగిరి, కొత్తగూడెం, జనగాం, భూపాలపల్లి తదితర జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి మరాఠ్వాడ వరకు ఉన్న ద్రోణి వాయువ్య తమిళనాడు నుంచి దక్షిణ ఇంటీరియర్ కర్నాటక మీదుగా మహారాష్ట్ర వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని పేర్కొంది.

## తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు..!

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండో విడతలో శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.



**కార్యాలయాల్లో కనీస వసతులు**


తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికి వదిలేశారని విమర్శించారు.

**12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు**

స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్ మల్కాజిగిరి, పటాన్‌చెరులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

*** మరో రెండేళ్లు పదవీకాలం పొడిగింపు**



మీడియా అకాడమీ చైర్మన్ పదవి మళ్లీ శ్రీనివాస్ రెడ్డినే వరించింది. ఆయన పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ రెడ్డి పదవీకాలం నిన్నటితో ముగియగా.. మళ్లీ ఆయనకే అవకాశం కల్పించింది ప్రభుత్వం. తాజా ఉత్తర్వులతో ఆయన 2028 ఫిబ్రవరి వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే పదవిలో ఉన్నవారినే మళ్లీ కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. పదవీకాలం ముగిసే సమయానికి కొన్ని గంటల ముందు ఉత్తర్వులు జారీ చేయడం ఆనవాయితీ. కానీ పదవీ కాలం ముగిసిన మరుసటి రోజున ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

## ఆ పసిపాప హంతకులకు ఉరి శిక్ష వేయాలి: కేటీఆర్ డిమాండ్

తెలంగాణ సమాజం మొత్తం బాధతో, ఆవేదనతో తలదించుకునే దుర్మార్గమైన సంఘటన కుమ్మెరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పసిపాపను హత్య చేసిన హంతకులను శిక్షించి జైల్లో వేయాలి, అవసరమైతే ఉరిశిక్ష వేయాలి కానీ బయటకి వదలవద్దని కేటీఆర్ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ గూండాల దాడిలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పసిపాప హంతకులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కడు ముమ్మాటికి దోషినే. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ ఎవరైనా ఆ పసిపాప ప్రాణాలు తీసిన హంతకులకు అండగా నిలబడటం ముమ్మాటికి తప్పే. హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని జైల్లో పెట్టాలి. దాడి చేసిన 8 మంది పైన ముమ్మాటికి హత్యానేరం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

*** ఈ దాడి మానవత్వానికే మచ్చ..**

బిడ్డకు పాలు ఇవ్వాల్సిన తల్లి ఖననం చేసి కన్నీళ్ళు పెట్టుకుంటూ న్యాయం కోసం రోడ్డు మీద కూర్చుంది. నాగర్‌కర్నూల్ అధికార యంత్రాంగం ఈరోజు ఆ బిడ్డతో పాటు రాజ్యాంగాన్ని కూడా ఖననం చేసింది. గుడిలో దర్శనం చేసుకునే అవకాశం కల్పించమని అడిగిన పాపానికి దాడి చేసి 2 నెలల పాపను చంపేశారు. ఈ దాడి మానవత్వానికే మచ్చ.. తెలంగాణ సమాజమే తలదించుకునే సంఘటన కుమ్మెరలో జరిగింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

*** ఆ పసిబిడ్డకు కులం, మతం అంటే ఏంటో తెలుసా..?**

రెండు నెలల పసిబిడ్డకు కులం, మతం, అధికారం అంటే ఏంటో తెలుసా? మనిషి పుట్టినాక పుట్టింది కులం, మతం మనుషులను చిన్నచూపు చూసి, దేవుడి దర్శనానికి వెళ్లకుండా అడ్డుకొని దాడి చేసి, తిరిగి వాళ్ళ మీదే కేసులు పెట్టారు. హంతకులు ఏ పార్టీ వారైనా హంతకులే.. చిన్నారిని హత్య చేసిన 8 మంది హంతకుల ముఠాకు శిక్ష పడేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యేకు డిమాండ్ చేస్తున్నాం. చనిపోయిన రెండు నెలల చిన్నారి ఒక ఎమ్మెల్యే బిడ్డనో, ఒక ఎంపీ బిడ్డనో, ఒక



రాజకీయ నాయకుడి బిడ్డనో అయితే పోలీసులు ఇలానే స్పందించేవారా? అని కేటీఆర్ నిలదీశారు.

*** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులకు సిగ్గుందా..?**

పసిగుడ్డు మొహమైనా చూసి వదిలేయండన్నా అంటే.. దుర్మార్గుడు, మానవమృగం కాలితో తంతే పసి పాప చనిపోయింది. బాధితులు మౌనిక, గణేష్ పోయి కంప్లైంట్ తీసుకోండని పోలీసులను అడిగితే మీరు సరిగ్గా రాసి ఇవ్వలేదని అన్నాడు అంట. నీకు జీతం ఇచ్చేది రేవంత్ రెడ్డి ఆయన తొత్తులు కాదు.. నువ్వు సేవ చేయాల్సింది బాధితులకు. సుమోటోగా కేసు తీసుకోవాల్సింది పోయి.. అధికార నాయకులకు ఫోన్ చేసి మీ మీద ఫిర్యాదు చేశారు.. మీరు కూడా ఫిర్యాదు చేయండని సిగ్గులేకుండా ప్రేరేపించావు. నాగర్‌కర్నూల్ పోలీస్ యంత్రాంగానికి సిగ్గుందా అసలు? పోలీసులకు జీతాలు ఇచ్చేది రాష్ట్ర ప్రజలు.. రేవంత్ రెడ్డి కాదు, ఆయన తొత్తులు కాదు. పోలీసులు వేసుకున్న యూనిఫాంకి గౌరవం ఇవ్వకుండా, చేస్తున్న ఉద్యోగానికి న్యాయం చేయకుండా అధికార పార్టీ నేతలను కాపాడడానికి ప్రయత్నిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

*** ఇల్లు కట్టిస్తాం.. తక్షణ సాయం కింద రూ. లక్ష**

కుమ్మెర బాధితుల కుటుంబానికి అండగా ఉంటామని, వారికి పది లక్షలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా రూ. లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలిసి కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## గాంధీ దవాఖానలో సరికొత్త చరిత్ర..
## తొలిసారి ఐవీఎఫ్ పద్ధతిలో శిశువు జననం

హైదరాబాద్‌లోని గాంధీ దవాఖాన సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రభుత్వ ఐవీఎఫ్ పద్ధతిలో తొలిసారిగా ఓ మహిళ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండగా, వారిని బుధవారం డిశ్చార్జ్ చేయనున్నారు. ప్రైవేటు దవాఖానల్లో రూ.లక్షలు ఖర్చయ్యే ఈ చికిత్సను తెలంగాణ ప్రభుత్వం గాంధీ హాస్పిటల్‌లో పూర్తి ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. నగరానికి చెందిన ఓ జంటకు ఏడేండ్ల క్రితం వివాహం జరిగింది. పిల్లల కోసం పలు ప్రైవేటు ఫెర్టిలిటీ సెంటర్లను ఆశ్రయించారు. అయితే భారీగా డబ్బులు ఖర్చయ్యాయి తప్ప ఫలితం లేకపోయింది. దీంతో సన్నిహితుల సూచన మేరకు 2024 అక్టోబర్‌లో వారు గాంధీ హాస్పిటల్‌లో ఉన్న సంతాన సాఫల్య కేంద్రానికి వచ్చారు. ప్రైవేటు ఫెర్టిలిటీ సెంటర్‌లో ఇంట్రాయుటెరైన్ ఇన్సెమినేషన్ (ఐయూఐ) విఫలమైందని తెలుసుకున్న డాక్టర్లు ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) చికిత్స అందించారు.




ఆ ప్రయత్నం విజయవంతమవడంతో ఫిబ్రవరి 7న ఆమె పండంటి శిశువుకు జన్మనిచ్చారు. దీంతో ప్రభుత్వ దవాఖానలో ఐవీఎఫ్ ద్వారా విజయవంతమైన మొదటి కేసుగా నిలిచింది. ఈ విషయాన్ని వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్నారు.

## 7 నగరాల్లో 'రైల్ పార్సిల్' యాప్ సేవలు

సికింద్రాబాద్: రైల్ పార్సిల్ యాప్‌ను దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఆవిష్కరించారు. మొత్తం 7 నగరాల్లో దీని ద్వారా సేవలు అందించనున్నారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖ, రాజమహేంద్రవరం, బెంగళూరు, చెన్నైలో ఈ సేవలు ఉంటాయి. 3 లాజిస్టిక్ పార్ట్‌నర్స్‌తో డోర్ డెలివరీ, మిడిల్ డెలివరీ, మెయిన్ డెలివరీ చేస్తారు. రైల్ పార్సిల్ యాప్‌తో సులువుగా, వేగంగా సేవలు అందుతాయని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అన్నారు.



*** పెన్షనర్లకు రైల్వే శాఖ హెచ్చరికలు**

పెన్షనర్లకు రైల్వే శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపింది. రైల్వే పెన్షనర్లు.. స్కామర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఏ రైల్వే అధికారి కూడా సోషల్ మీడియా, కాల్స్ ద్వారా గోప్య సమాచారాన్ని అడగరని స్పష్టం చేసింది. అనుమానాస్పద కాల్స్, సందేశాలను వెంటనే పోలీసు సైబర్ సెల్, సంబంధిత అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయానికి నివేదించాలని పెన్షనర్లకు సూచించింది.

## మజ్లిస్ సహకారంతోనే కాంగ్రెస్ దాడులు.. సీఎం రేవంత్‌పై బీజేపీ చీఫ్ ఫైర్

ఉత్తర తెలంగాణలో పూర్తిగా ఉద్రిక్త వాతావరణం నెలకొందని.. మజ్లిస్ సహకారంతోనే కాంగ్రెస్ పార్టీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు మండిపడ్డారు. ఉత్తర తెలంగాణలో హిందువులపై దాడులు, హైదరాబాద్ నగరంలో ఆలయాలపై దాడులపై డీజీపీ శివధర్ రెడ్డికి బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలోని బృందం ఫిర్యాదు చేసింది. అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజుల క్రితం బాన్సువాడలో ఒక హిందూ అమ్మాయి భక్తి గీతాలు వింటూ ఉంటే కొందరు అభ్యంతరం చెబుతూ దాడి చేసే ప్రయత్నం చేశారు. అక్కడ మత ఘర్షణ వాతావరణాన్ని ఎంఎంఏఎం నేతలు సృష్టించారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు, హిందూ సంస్థలు బంద్‌కు పిలుపునిచ్చాయి. బంద్‌లో పాల్గొన్న బీజేపీ నేతలు, హిందూ యువకులను అరెస్టు చేశారు. 27 మందిని జైల్లో పెట్టారు. అదే కేసులో ఇంకా పది మందిని అబ్‌స్కాండింగ్ చూపిస్తూ కుటుంబ సభ్యులను పోలీసులు వేధించారు. అదే సమయంలో కామారెడ్డిలో మా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మీద కాంగ్రెస్ నేతలు దాడి చేసే ప్రయత్నం చేశారు. వందలాది మంది కాంగ్రెస్ నేతలు మజ్లిస్ సహకారంతో బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు మీద దాడి చేశారు. సమయానికి బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఎమ్మెల్యేకు ప్రమాదం తప్పిందని రామచందర్ రావు తెలిపారు.

*** ఉత్తర తెలంగాణలో భయంకరమైన వాతావరణం**




రుద్రారం గ్రామంలో అడ్వకేట్ కల్యాణి మీద దాడి చేశారు ఎంఐఎం నేతలు. అక్కడ మత ఘర్షణ వాతావరణం సృష్టించారు. నిన్న, ఇవాళ పోలీసులు మా కార్యకర్తలను పట్టుకెళ్తున్నారు. ఉత్తర తెలంగాణలో భయంకరమైన వాతావరణం సృష్టించారు. మజ్లిస్ అరాచకాలు పెరిగిపోతున్నాయి. సీఎం రేవంత్ ఉన్నారన్న ధైర్యంతో మజ్లిస్ కార్యకర్తలు హిందువులపై అత్యాచారాలు, దాడులకు పాల్పడుతున్నారు. పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారు. ఎవరి మీద కూడా చర్యలు తీసుకోవడం లేదు. మా మీద దాడులు జరిగాయి.. అయినా కూడా కేసులు మా మీదనే పెడుతున్నారు. దాడులు చేసిన వారిపైన కేసులు లేవు. ఇలాంటి వాతావరణానికి సీఎం రేవంతే కారణం అని బీజేపీ చీఫ్ మండిపడ్డారు.

*** రంజాన్ నాడు బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు..?**

చాంద్రాయణ గుట్ట, బార్కస్, సఫిల్‌గూడ, జూబ్లీహిల్స్, కీసరలో ఆలయాలపై దాడులు చేశారు. ఈ ఘటనల వెనుక ఎవరున్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రోత్సాహం లేదా..? మార్చి 16న బడ్జెట్ సమావేశాలు ప్రారంభించి 20న బడ్జెట్ ప్రవేశపెడుతారట.. రంజాన్ నాడు బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు..? ఎందుకు అదే రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడానికి కారణం ఏంటి..? శాంతి భద్రతలు మీ చేతులో ఉన్నాయి.. ప్రజలు క్షేమంగా లేరు. దాడులకు పాల్పడుతూ అరాచకాలు సృష్టిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీజీపీకి విన్నవించామని రామచందర్ రావు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య



బాసర: నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బాలికల హాస్టల్‌లో బలవన్మరణానికి పాల్పడినట్లు సిబ్బంది గుర్తించారు. ఆమెది వనపర్తి జిల్లా. కుటుంబసభ్యులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించారు. మృతదేహాన్ని భైంసా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# బెల్ట్ .. ఫుల్.!

- ○ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులు -గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు -షాపు పక్కనే సిట్టింగ్, సిండికేట్ లు ఏర్పాటు
- ○ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- ○ నిద్రావస్థలో చోద్యం చూస్తున్న అబ్కారీశాఖ అధికారులు



**(కనుకు రమేష్..)**

**అశ్వాపురం /పినపాక /కరకగూడెం, ఫిబ్రవరి 25 (భారతశక్తి):** పినపాక నియోజకవర్గంలో విచ్చల విడిగా మద్యం బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. బెల్ట్ షాపుల దందా మూడు బాటిళ్లు.. ఆరు గ్లాసులుగా తయారైంది. అబ్కారీశాఖ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా అశ్వాపురం,



పినపాక, కరకగూడెం మండలాల్లోని పచ్చని పల్లెల్లో ఇంటింటికి బెల్ట్ షాపు ఏర్పాటుచేస్తోంది. మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. ఎక్కడ పడితే అక్కడ కావలసినంత మద్యం 24 గంటలూ అందుబాటులో ఉంటోంది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 150 నుండి 400 వరకు బెల్టు షాపులు అనుబంధంగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టుషాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా ఎక్సైజ్ అధికారులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వైన్స్ షాపుల పక్కనే సిట్టింగ్ లకు రూమ్ ఏర్పాట్లు చేసుకొని అమ్మకాలు సాగిస్తున్నారు. అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారు.

*** బినామీలే సిండికేట్**

ఏజెన్సీలో నమ్మినబంటులైన గిరిజనుల పేర్లతో బల్కు గా కోట్లల్లో డీడీలు తీసి లాటరీ పద్ధతిలో వైన్ షాపులు దక్కించుకున్నారు. గిరిజనుల పేరు మీద లాటరీ పద్ధతిలో వచ్చిన మద్యం షాపులకు అమాయకులైన గిరిజనులకు తులమో ఫలమో ముట్టజెప్పి అధిక సంపాదన కోసం బినామీ కాంట్రాక్టర్లు సిండికేట్ గా అవతారమెత్తారు. కోట్లు గడించేందుకు వైన్ షాపు పక్కనే సిండికేట్ కార్యాలయం ఏర్పాటు చేసి అధిక రేట్లకు బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తున్నారు. అశ్వాపురం సిండికేట్ కార్యాలయం నుండి రోజుకు 20 లక్షల వరకు మద్యం బెల్టుషాపులకు తరలిపోతుందని సమాచారం. వైన్ షాపులు సమయపాలన లో తెరిచి ఉంచిన ఏజెన్సీలోని మద్యం ప్రియులకు కావలసిన మద్యం దొరకదు. ఎక్కువగా మందు బాబులు సేవించే మద్యం క్వార్టర్ కు ఎమ్ ఆర్ పి ధర కన్న రూ.20 ఎక్కువ రేటుతో బెల్టుకు తరలిస్తున్నారు. వైన్స్ షాప్ ల కంటే బెల్ట్ షాపుల్లోనే మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి.





*** అక్రమంగా తరలిస్తున్న మద్యం***

అశ్వాపురం మండలంలోని మొండికుంటలో ఒక్కటి, చింతిర్యాల క్రాస్ రోడ్డు సమీపంలో ఒక్కదగ్గరే రెండు వైన్స్ షాపులు ఏర్పాటు చేశారు. వైన్స్ పక్కనే మద్యం సిండికేట్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అక్కడి నుండి ఉదయాన్నే 6 గంటల నుండి పచ్చని పల్లెల్లోకి అక్రమంగా మద్యం తరలిపోతుంది. గ్రామాల్లో కొంతమంది ప్రజలు బెల్ట్ షాపు నిర్వహణ ఉపాధిగా మల్చుకొని కుటుంబాల్లో కలహాలు కొనితెచ్చుకుంటున్నారు. మద్యం అలవాటుతో కొన్ని కుటుంబాలు చిన్నబిన్నమైన సందర్భాలు, హత్యలు, మానభంగాలు జరిగిన ఘటనలు లేకపోలేదు. గ్రామాల్లో గల్లి గల్లికి, ఇంటికి ఇంటికి మద్య బెల్టుషాపులు పుట్టకొస్తుండడంతో మైనర్లు సైతం మద్యానికి బానిసలవుతున్నారు.

*** మామూళ్ల మత్తులో అధికారులు**

నూతన మద్యం పాలసీ నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని మహిళ, ఆదివాసీ, కుల సంఘాలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ తమ తమ పరిధిలో ఉన్నతాధికారులు, అధికారులు, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతుతున్నాయి. ఎక్సైజ్ అధికారులతో పాటు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల్లో పోలీసులు, రెవెన్యూశాఖ, కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగానే వ్యక్తమవుతున్నాయి.

---



# తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు..!

- * సీఎంతో చర్చించాక డిజైన్లకు తుదిరూపు
- * ప్రజలకు అత్యుత్తమ సేవలందేలా నిర్మాణం
- * అద్దె భవనాలకు ముగింపు పలుకుతాం
- * రాష్ట్ర మంత్రి పొంగులేటి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి) : రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండో విడతలో శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.

**కార్యాలయాల్లో కనీస వసతులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్ లను నిర్మించి నిర్వహణను గాలికి వదిలేశారని విమర్శించారు.

*** 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు**

స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్ మల్కాజిగిరి, పటాన్ చెరులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

---

## చెరువుల పునరుద్ధరణకు

# హైడ్రా 'రెండో విడత' ప్రణాళిక

- * ఎఫ్‌టీఎల్ పరిధిలో మార్పుల్లేవు.. ఆక్రమణలపై ఉక్కుపాదం
- * గంగారం, ఈర్ల చెరువుల వద్ద క్షేత్రస్థాయి పరిశీలన





హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి) : నగరంలో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ పనులను హైడ్రా (HYDRAA) వేగవంతం చేసింది. రెండో విడతలో భాగంగా ఎంపిక చేసిన 14 చెరువుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. బుధవారం రామచంద్రాపురంలోని గంగారం చెరువు (111 ఎకరాలు), ఈర్ల చెరువు (32 ఎకరాలు)లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల్లోకి నేరుగా మురుగునీరు చేరడం, గుర్రపుడెక్క పేరుకుపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆయన, తక్షణమే ప్రక్షాళన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**మురుగునీటి మళ్లింపు.. ఎస్‌టీపీల నిర్మాణం**

వందల ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువులు ప్రస్తుతం మురుగునీటి ప్రవాహంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. వరద కాలువలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నేరుగా మురుగునీరు చెరువుల్లో కలవడమే దీనికి ప్రధాన కారణమని హైడ్రా గుర్తించింది. మురుగు నీటిని మళ్లించి, ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రం)ల ద్వారా శుద్ధి చేసిన తర్వాతే చెరువుల్లోకి వదిలేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సూచించారు. ఇందుకోసం అవసరమైన సెడిమెంటేషన్ పాండ్‌ల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు.

**ఎఫ్‌టీఎల్ నిబంధనల్లో రాజీ లేదు:**

సున్నం చెరువుతో పాటు నగరంలోని ఏ చెరువు ఎఫ్‌టీఎల్ (పూర్తి స్థాయి నీటి మట్టం) పరిధిలోనూ మార్పులు ఉండబోవని హైడ్రా స్పష్టం చేసింది. 2014లో నిర్ణయించిన హద్దుల ప్రకారమే అభివృద్ధి పనులు జరుగుతాయని, హైకోర్టు ఉత్తర్వులకు లోబడే చర్యలు ఉంటాయని కమిషనర్ వివరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన విమర్శలను ఆయన తోసిపుచ్చారు. "గతంలో హైడ్రా చర్యలను అభినందించిన ఎమ్మెల్యే, ఇప్పుడు వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు.



**ఆక్రమణల తొలగింపు - ప్రజా ప్రయోజనం:**

హైడ్రా ఇప్పటివరకు 1240 చోట్ల ఆక్రమణలను తొలగించి, సుమారు 1310 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ముఖ్యంగా భూముల విలువ ఎక్కువగా ఉన్న కూకట్‌పల్లి జోన్ నుంచే 40 శాతం ఫిర్యాదులు వస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న భూములను కేవలం ఖాళీగా ఉంచడమే కాకుండా, వాటిని ప్రజావసరాలకు వినియోగిస్తున్నారు.

గాజులరామారం: స్వాధీనం చేసుకున్న 300 ఎకరాలను సాంఘిక సంక్షేమ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయింపు.

కొండాపూర్: కాపాడిన 7 ఎకరాలను విద్యా సంస్థలు, పార్కుల అభివృద్ధికి అప్పగింత.

**పర్యావరణ హితంగా సుందరీకరణ**

చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని ప్రభుత్వ భూమిని రక్షించడమే కాకుండా, అక్కడ ప్రజల కోసం పార్కులు, చిన్నారుల ప్లే ఏరియాలు, సీటింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. చెరువుల చుట్టూ నీడనిచ్చే చెట్లను పెంచి, పర్యావరణహితమైన నగర నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు హైడ్రా ప్రకటించింది.

---




# తెలంగాణలో రెండురోజులు వానలే..!

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి) : తెలంగాణలో రెండురోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, వనపర్తి, భువనగిరి, కొత్తగూడెం, జనగాం, భూపాలపల్లి తదితర జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి మరాఠ్వాడ వరకు ఉన్న ద్రోణి వాయువ్య తమిళనాడు నుంచి దక్షిణ ఇంటీరియర్ కర్నాటక మీదుగా మహారాష్ట్ర వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని పేర్కొంది.

# చిన్నగా 'మాయ' చేయొచ్చు!



ఆఫీసు అయినా, ప్రయాణమైనా... 'ముందు జాగ్రత్త' మీదే మన దృష్టి కదూ! అనుకోకుండా పార్టీకి పిలుపు రావొచ్చు. హడావుడిగా సిద్ధమవ్వాల్సి ఉండొచ్చు. అవసరం ఏదైనా అప్పటికప్పుడు కంగారుపడటం మనకు నచ్చదు. కాబట్టే, మనదైన కిట్ హ్యాండ్ బ్యాగులో ఎప్పుడూ ఉండాల్సిందే. కానీ రోజూ ఆ బరువు మోయాలా? చిన్నగా వీటిని ప్రయత్నిస్తే పోలా!



**రంగుల క్యాప్సూల్**


పెదాలకు రంగులద్దడం వయసుతో సంబంధం లేకుండా ప్రతి అమ్మాయీ మెచ్చే పని. మేకప్ మీద ఆసక్తి లేకపోయినా ఆఫీసులు, కాలేజీలకు దీన్ని మాత్రం రోజువారీగా ప్రయత్నించేవాళ్లూ చాలామందే. అంతేనా, మూడ్‌ని బట్టి షేడ్‌ని ఎంచుకుంటుంటారు. అంటే బ్యాగులో కనీసం రెండు మూడైనా ఉండాల్సిందేగా! ఈ చిట్టి మ్యాటే లిప్‌స్టిక్‌లు తీసుకోండి. రెండు మూడేంటి ఎన్నైనా పెట్టేసుకోవచ్చు. పైగా బరువు తక్కువ.

**కురులనీ మెరిపించొచ్చు**

ముఖాన్ని అయితే మేకప్‌తో మాయ చేయొచ్చు. మరి కురుల సంగతేంటి? పొరపాటున వారం రోజులు ఊరెళ్తున్నామంటే షాంపూ శాచెట్లు





తీసుకెళ్లొచ్చు. కండిషనర్ అలాకాదుగా! మరి పరిష్కారం ఏంటంటే... ఈ హెయిర్ క్యాప్సూల్సే. చిట్టిగా ఉన్న వీటిని తుంచి, సీరమ్‌ను కురులకు పట్టిస్తే సరి. చక్కగా మెరుస్తూ నిగనిగలాడతాయి.


**మేకప్ అద్దేయొచ్చు**

ఫౌండేషన్, కన్సీలర్... ముఖం మెరిపించాలంటే ఈ బేసిక్ ఉత్పత్తులు కావాల్సిందే. వీటినీ ఏ జంజాటం లేకుండా తీసుకెళ్లొచ్చు. మేకప్ క్యాప్సూల్స్ అందుకు వచ్చినవే. కొన్ని అయితే బీబీ, సీసీ క్రీమ్‌ల్లా ఒకటే రాసుకుంటే సరిపోయేలానూ వస్తున్నాయి. ముఖానికి అలా టచప్ ఇచ్చేస్తే చాలు. పర్‌ఫెక్ట్ లుక్‌తో బయటికి వెళ్లిపోవచ్చు. బరువు లేకుండా... అందం విషయంలో రాజీ పడకుండా ఈ చిట్టి నేస్తాలు భలేగున్నాయి కదూ! కీ చెయిన్‌కి చిట్టి బ్యాగు తగిలించుకునీ వీటిని సర్దేసుకోవచ్చు. ఇంకేం ప్రయత్నించేయండి మరి.

# వయసు కనిపించకుండా..!

వయసు పైబడుతున్న కొద్దీ ముఖంపై ముడతలు ఏర్పడటం సహజం. దీనిని నివారించడానికి చాలామంది తరచూ బ్యూటీపార్లర్‌కి వెళుతుంటారు. యాంటీ ఏజింగ్ క్రీములు రాయడం, ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే వీటితో పాటు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మరింత యవ్వనంగా కనిపించవచ్చు అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో- ఆహారంలో తప్పనిసరిగా భాగం చేసుకోవాల్సిన కొన్ని పదార్థాల గురించి తెలుసుకుందామా..







**ఉసిరి..**

ఉసిరిలో విటమిన్ 'సి' అధికంగా లభిస్తుంది. అలాగే చర్మపోషణకు అవసరమైన ఖనిజ పదార్థాలు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. దీనిలోని పోషకాలు రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తాయట. దీనివల్ల చర్మానికి సరైన పోషణ అందుతుంది. ఫలితంగా చర్మం ముడతలు పడటం తగ్గి యవ్వనంగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. ఉసిరిని తినడం వల్ల జుట్టు రాలే సమస్య కూడా తగ్గే అవకాశం ఉందంటున్నారు.

**సాల్మన్ చేపలు..**

సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ కణాలు పాడవకుండా రక్షణ కల్పిస్తాయట. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా తయారవుతుంది అంటున్నారు నిపుణులు.

**ఆలివ్ నూనె..**

ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి, అందానికి మేలు చేస్తుందన్న విషయం తెలిసిందే. దీనిలో ఉండే పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు, మోనోశ్యాచురేటెడ్ కొవ్వులు.. వృద్ధాప్య ఛాయలు రానివ్వకుండా చేస్తాయి. అందుకే వంటల్లో ఆలివ్‌నూనెను కూడా చేర్చుకోవాలి. అలాగే అప్పుడప్పుడు ఆలివ్ నూనెతో చర్మాన్ని మర్దన చేసుకుంటూ ఉండాలని చెబుతున్నారు నిపుణులు.

**డార్క్ చాక్లెట్..**

సూర్యరశ్మి, అతినీలలోహిత కిరణాల ప్రభావం వల్ల కూడా చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతుంది. కొకోవా బీన్స్‌తో తయారు చేసిన డార్క్ చాక్లెట్ ఈ ప్రభావాన్ని కాస్త తగ్గిస్తుందట.



దీనిలో లభించే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి రక్త ప్రసరణ సరిగా జరిగేలా చేస్తాయట. అలాగే ఇది చర్మం తేమను కోల్పోకుండా కాపాడుతుందట. ఫలితంగా చర్మం యవ్వనంగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు.


**డ్రై ఫ్రూట్స్..**

బాదం, జీడిపప్పు, పిస్తాలాంటి గింజలను తినడం ద్వారా అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు వంటివి పుష్కలంగా లభిస్తాయి. వీటివల్ల ఆరోగ్యంగానే కాదు.. అందంగానూ తయారవ్వచ్చు. అయితే వీటిని మరీ ఎక్కువగా తినడం వల్ల లావయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల మోతాదు మించకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఇవి కూడా!**

* నారింజ జాతి పండ్లలో నీటి శాతం ఎక్కువ ఉంటుంది. అలాగే విటమిన్ 'సి' కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది.
* రోజూ సరైన మోతాదులో నీళ్లు తాగడం వల్ల చర్మానికి కావాల్సిన తేమ అందుతుందని చెబుతున్నారు నిపుణులు.





# మనసు పెట్టి తింటున్నారా?

**ఆహారం పైనే పూర్తి దృష్టి పెట్టాలన్నా, రుచిని ఆస్వాదించాలన్నా.. భోజనం చేసే క్రమంలో కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు నిపుణులు.**

* తినేటప్పుడు మొబైల్, టీవీ.. తదితర గ్యాడ్జెట్స్‌కి దూరంగా ఉండాలి.
* పనులున్నాయని గబగబా తినేయడం కాకుండా.. 2030 నిమిషాల సమయం భోజనానికి కేటాయించాలి.
* ఎంత తింటామో, అంతా ఒకేసారి ప్లేట్లో పెట్టుకోవడం కాకుండా.. కొద్దికొద్దిగా ఆహారం ప్లేట్లో వడ్డించుకోవాలి. ఎందుకంటే ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఆహారం ప్లేట్లో కనిపిస్తే త్వరగా తినేయాలన్న ఆతృత పెరుగుతుంది. తద్వారా మనసు పెట్టి తినలేం. కాబట్టి తక్కువ మొత్తంలో.. ఓ ముద్ద తగ్గించి తినడం మంచిది.
* కొంతమంది ఆహారాన్ని నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల ఆహారం రుచిని ఆస్వాదించలేకపోతారు. ఇదీ మనసు పెట్టకుండా తిన్నట్లేనట! అందుకే నోట్లో పెట్టుకున్న ముద్దను నెమ్మదిగా నములుతూ.. రుచిని ఆస్వాదిస్తూ తింటే ఆహారంపై ప్రేమ పెరుగుతుంది.
* తినే ముందు, మధ్యలో, తిన్నాక.. ఇలా ఎప్పటికప్పుడు ఆకలిని పరిశీలించుకుంటూ తినడం ముఖ్యం. తద్వారా శరీరానికి ఎంత ఆహారం అవసరమో అన్న విషయం అవగతమవుతుంది. ఫలితంగా ఎక్కువ ఆహారం తినకుండా జాగ్రత్తపడచ్చు.
* చాలామందికి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ తినడం అలవాటు! ఈ క్రమంలో ఇతర విషయాలు కాకుండా.. మీరు తినే ఆహారం గురించే మాట్లాడుకోవడం, ఆరోగ్యకరమైన ఆప్షన్ల గురించి పంచుకోవడం, రుచుల్ని ప్రశంసించడం కూడా మైండ్‌ఫుల్ ఈటింగ్ కిందకే వస్తుంది.
* కొంతమందికి డైరీ రాయడం అలవాటు! ఇలాంటి వారు ఫుడ్ డైరీ అలవాటు చేసుకోవచ్చు. ఇందులో భాగంగా ఆ రోజు తిన్న ఆహార పదార్థాలువాటిలోని పోషకాల గురించి అందులో పొందుపరచుకోవచ్చు.. ఫలితంగా ఆహారంపై ప్రేమ పెరుగుతుంది. హెల్దీ ఆప్షన్లు ఎంచుకోవాలన్న మక్కువా అలవడుతుంది.




# ఆంథ్రోపిక్.. అనతి కాలంలోనే టెక్ దిగ్గజాలను అధిగమించి!

టెక్ రంగంలో 'ఆంథ్రోపిక్' ఏఐ ప్రకంపనలు సృష్టిస్తోంది. కొత్త ఏఐ మోడళ్లతో కంపెనీలను ఆకర్షిస్తోంది. దీంతో ఆ సంస్థ మార్కెట్ విలువ అనతికాలంలోనే రికార్డు స్థాయికి చేరింది. ఐదేళ్ల క్రితం స్టార్టప్‌గా ప్రారంభమైన ఆ సంస్థ.. మార్కెట్ విలువలో అనేక టెక్ దిగ్గజాలను మించిపోతోంది. తాజాగా ఆంథ్రోపిక్ విలువ 380 బిలియన్ డాలర్లకు చేరినట్లు అంచనా. ఓపెన్‌ఏఐ నుంచి బయటకు వచ్చిన కొందరు పరిశోధకులు 2021లో ఆంథ్రోపిక్ ఏఐని స్థాపించారు. క్లాడ్ బ్రాండ్ కింద కొత్త ఏఐ మోడళ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సొంతగా కోడ్ రాయడం, సాఫ్ట్‌వేర్‌లో లోపాలను పరిష్కరించడం, డేటా అనాలసిస్‌తోపాటు కఠినమైన టాస్క్‌లను కూడా పూర్తిచేసే సామర్థ్యమున్నట్లు చెబుతోన్న సంస్థ.. ఐటీ సర్వీస్ ప్రొవైడర్లకు సవాల్ విసురుతోంది. అయినప్పటికీ ఈ ఏఐ టూల్స్ వల్ల వేగంగా పని జరగడంతోపాటు ఖర్చులు తక్కువయ్యే అవకాశం ఉండడంతో అనేక కంపెనీలు ఇందులో పెట్టుబడులు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సిరీస్ జీ నుంచి 30 బి.డాలర్ల పెట్టుబడులు సేకరించడంతో సంస్థ విలువ 380 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు



ఆంథ్రోపిక్ ఓ ప్రకటనలో పేర్కొంది. మూడేళ్ల క్రితం ఒక డాలర్‌తో మొదలైన ఆదాయం ప్రస్తుతం 14 బిలియన్ డాలర్లకు పెరిగిందని తెలిపింది.

# ఏఐకి టీసీఎస్ భయపడదు

**: సీఈఓ కృతివాసన్**

కృత్రిమ మేధ సాంకేతికతకు దిగ్గజ ఐటీ సంస్థ టీసీఎస్ భయపడదని ఆ సంస్థ సీఈఓ కృతివాసన్ పేర్కొన్నారు. ఏఐ వల్ల సంభవించే మార్పులకు అనుగుణంగా కంపెనీ విధానాలు మార్చుకుంటున్నామని అన్నారు. సంస్థ వార్షిక ఈవెంట్‌లో మాట్లాడిన ఆయన.. ఏఐ టూల్స్ వినియోగంతో స్వీయ ఆదాయం తగ్గినా ఫర్వాలేదన్నారు. వీటిని ఉపయోగించాలని సిబ్బందిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగంలో యువ నిపుణులతో పోలిస్తే సీనియర్ స్థాయి ఉద్యోగులు నెమ్మదిగా ఉన్నట్లు గుర్తించామని కృతివాసన్ పేర్కొన్నారు. తమ ఆరు లక్షల సిబ్బందిలో



ఏఐ నైపుణ్యాలు ఉండాలని భావిస్తున్నామన్న ఆయన.. ఉద్యోగులు కూడా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి అవకాశాలను నూతన సాంకేతికత దెబ్బతీస్తుందనే విషయంపై సంస్థ భయపడదన్నారు.

# అనిల్ అంబానీ నివాసం అటాచ్ చేసిన ఈడీ

రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన ముంబయి నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. 17 అంతస్తులతో 66 మీటర్ల ఎత్తున్న ఈ విలాసవంతమైన ఇల్లు.. ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో ఉంది. దీని విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌తో సంబంధం ఉన్న కేసులో భాగంగా ఆ ఇంటిని ఈడీ అటాచ్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు అటాచ్



చేసిన ఆస్తుల విలువ దాదాపు రూ.15,700 కోట్లకు చేరుకుంది. మరోవైపు.. ఈ నెల 26న విచారణకు హాజరు కావాల్సిందిగా అనిల్ అంబానీకి ఈడీ సమన్లు జారీ చేసింది. 2025 ఆగస్టులో ఒకసారి ఆయన ఈడీ విచారణకు హాజరయ్యారు. ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లనని ఇటీవల సుప్రీం కోర్టుకు తెలిపారు.

# ఆరోగ్య బీమా Vs అత్యవసర నిధి..ఏది సరైంది?

ఏ కుటుంబానికైనా ఆర్థిక ప్రణాళికలో ఆరోగ్యమనేది చాలా కీలకమైన విషయం. ఎందుకంటే, ఎవరైనా అనారోగ్యానికి గురయితే ఖర్చు ఎంతవుతుందో పూర్తిగా అంచనా వేయలేరు. సందర్భం ఏదయినా ఒకేసారి ఎక్కువ నగదు మొత్తం కూడా ఎవరి వద్ద ఉండదు. అలాంటప్పుడు ఆరోగ్య బీమా ఉండడం ఎనలేని సహాయకారిగా ఉంటుంది. ఊహించని వైద్య ఖర్చులకు వ్యతిరేకంగా సమగ్ర ఆర్థిక రక్షణను అందించడానికి ఆరోగ్య బీమా మెరుగ్గా పనిజేస్తుంది. అయితే, ఆరోగ్య బీమా ఉన్నప్పటికీ కొన్ని ఖర్చులు సొంతంగా భరించవలసి రావచ్చు. అటువంటప్పుడు మనం సమకూర్చుకున్న అత్యవసర నిధి కూడా ఆర్థికంగా ఎంతో చేయూతనిస్తుంది. ఆరోగ్య బీమా, అత్యవసర నిధి గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకుందాం.

### బీమా, అత్యవసర నిధి

ఆరోగ్య బీమా సాధారణ, ప్రధాన వైద్య ఖర్చుల నుంచి విస్తృత రక్షణను అందిస్తుంది. అయితే, అత్యవసర నిధి ఊహించని ఖర్చులు లేదా కవరేజ్‌లో అంతరాలకు భద్రతా వలయంగా పని చేస్తుంది. ఆర్థిక నిపుణులు సాధారణంగా 36 నెలల విలువైన జీవన వ్యయాలకు సరిపడా (అత్యవసర) నిధిని ఆదా చేయాలని సిఫార్సు చేస్తారు. అయితే, ప్రత్యేకంగా ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చులు విస్తృతంగా ఉంటాయి. కాబట్టి, అధిక మొత్తంతో కూడిన కొన్ని అత్యవసర ఖర్చులు కవరవ్వడానికి ఈ నిధిని పెంచుకోవడం కూడా చాలా అవసరం.

### నిధితో అదనపు ఖర్చులు

కొన్ని విధానాలు లేదా చికిత్సలు పూర్తిగా ఆరోగ్య బీమా పరిధిలో కవరవ్వకపోవచ్చు. ఇది ఊహించని ఖర్చులకు దారితీస్తుంది. మీరు నెట్‌వర్క్ ఆసుపత్రుల వెలుపల చికిత్స తీసుకుంటే, ఆసుపత్రి బిల్లులు సొంతంగా చెల్లించి క్లెయిం రీయింబర్స్‌మెంట్ కోసం వేచి ఉండవలసి ఉంటుంది. బీమా పత్రాలు, క్లెయింలను మేనేజ్ చేయడం కొన్నిసార్లు సంక్లిష్టంగా ఉండొచ్చు, సమయం కూడా పట్టొచ్చు. ఇంకా, పేషెంట్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కొన్ని అదనపు ఖర్చులు కూడా ఆర్థికంగా ఇబ్బందులకు గురిజేస్తుంటాయి. ఇలాంటప్పుడు అత్యవసర నిధి ఉండడం వల్ల కొంత వరకు తాత్కాలిక ఉపశమనాన్నిస్తుంది. మందులను కొనడం, మీ పాలసీ కింద కవరవ్వని పరీక్షలకు నగదు చెల్లించడం లేదా ప్రత్యామ్నాయ చికిత్సలు వంటి బీమా పరిధిలో లేని అనేక ఖర్చులకు అత్యవసర నిధిని ఉపయోగించవచ్చు.

### చిన్న క్లెయింలు

ఆరోగ్య బీమా ఉన్నప్పుడు చాలా మంది ప్రతి చిన్న అనారోగ్యానికి బీమాపై ఆధారపడుతుంటారు. కానీ, ఇలాంటి వాటిని క్లెయిం చేసినప్పుడు పునరుద్ధరణ సమయంలో అదనంగా వచ్చే బీమా కవరేజ్/రెస్టోరేషన్ వంటి ప్రయోజనాలను కోల్పోతారు. కాబట్టి, తక్కువ ఖర్చు గల అనారోగ్యాలకు క్లెయిం చేయకుండా ఆ ఖర్చులకు అత్యవసర నిధిని ఉపయోగించొచ్చు. దీనివల్ల బీమా పునరుద్ధరణ సమయంలో ప్రీమియం పెరగకుండా ఉండడంతో పాటు అదనపు ప్రయోజనాలు కూడా లభించే అవకాశముంటుంది.

### నిధిపై మాత్రమే ఆధారపడితే..

కేవలం అత్యవసర నిధిపై మాత్రమే ఆధారపడితే కొన్ని కీలకమైన సమయాల్లో చాలా ఆర్థిక ఇబ్బందులు కూడా ఏర్పడే అవకాశం ఉంది. ఆసుపత్రిలో చేరడం వల్ల నిధి తగ్గితే, దాన్ని త్వరగా పూరించడం కష్టమైన పని. ఆరోగ్య ఖర్చులు పెరగడం వల్ల, మీ ప్రస్తుత అత్యవసర నిధి కొన్ని సంవత్సరాల తర్వాత సరిపోకపోవచ్చు. మీరు లిక్విడ్ రూపంలో అత్యవసర నిధిని ఉంచుతున్నందున, దాన్ని ఇతర అవాంఛిత ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించే అవకాశముంది. అలాంటప్పుడు నిధి బాగా తగ్గిపోయే/తుడిచిపెట్టుకుపోయే అవకాశముంటుంది. సీనియర్ సిటిజన్లు పదే పదే ఆసుపత్రిలో చేరే అవకాశం ఎక్కువగా ఉండడం వల్ల కేవలం అత్యవసర నిధిపై పూర్తిగా ఆధారపడడం అంత మంచిది కాదు. ఇంకా సీనియర్లకు ఆదాయం ఉండదు కాబట్టి, అత్యవసర నిధిని సమకూర్చుకోవడం కూడా ఇబ్బందే.




# నెట్‌రన్‌రేట్ కంటే.. విజయానికే తొలి ప్రాధాన్యం: ఇర్ఫాన్



టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వేతో భారత్ సూపర్ 8 మ్యాచ్‌లో తలపడనుంది. ఇందులో విజయం సాధిస్తే.. విండీస్‌తో జరిగే మ్యాచ్ అత్యంత కీలకం కానుంది. అందులో గెలిస్తే సెమీస్ బెర్తు దాదాపు ఖాయం కానుంది. అందుకే, నెట్‌రన్ రేట్ కంటే విజయాలపైనే దృష్టి పెట్టాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు. "మ్యాచ్ ప్రారంభం సమయంలో నెట్‌రన్ రేట్ గురించి ఆలోచిస్తారని అనుకోవడం లేదు. మొదట మ్యాచ్‌లో విజయం సాధించడమే ప్రాధాన్యం. మంచి ప్రదర్శన ఇచ్చి గెలిస్తే చాలు. ఆ తర్వాతే రన్‌రేట్ గురించి ఆలోచించాలి. అలా కాకుండా నెట్ రన్‌రేట్ గురించి ఆలోచిస్తూ ఉంటే మ్యాచ్ ఫలితంపైనా ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. జింబాబ్వేతో మ్యాచ్ అనంతరం విండీస్‌తో తలపడాల్సి ఉంది. టీ20ల్లో ప్రతిసారి 100కిపైగా పరుగుల తేడాతో గెలవడం తేలికైన విషయం కాదు. అందుకే, రెండు మ్యాచుల్లోనూ విజయం సాధిస్తే ఆటోమేటిక్‌గా మనం సెమీస్‌కు చేరుకొనే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ఇప్పుడు నెట్ రన్‌రేట్‌లో విండీస్, దక్షిణాఫ్రికా చాలా దూరంలో ఉన్నాయి. నెట్ రన్‌రేట్‌ను రికవరీ చేయడం కాస్త కష్టమే. అందుకే, మిగతా రెండు మ్యాచుల్లోనూ గెలిస్తే సరిపోతుందని భావిస్తున్నా" అని పఠాన్ వెల్లడించాడు.

### సూర్య మూడో స్థానంలో..

"కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే బాగుండేది. అయితే, గత మ్యాచ్ ప్రకారం చూస్తే.. అభిషేక్, ఇషాన్ త్వరగా ఔట్ కావడంతో సూర్య వెంటనే బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. అతడు మిడిల్ ఓవర్లలో చాలా ప్రభావం చూపిస్తాడు. కనీసం 160 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు రాబడతాడు. ఒకవేళ కొత్త బంతితో ఒక మంచి డెలివరీతో ఔటయ్యే ప్రమాదమూ లేకపోలేదు. అందుకే, అతడిని ఆపడం వెనుక పరిస్థితిని నేను అర్థం చేసుకోగలను" అని పఠాన్ విశ్లేషించాడు.




# శ్రీలంక అవుట్.. సూపర్-8లో కివీస్ ఘన విజయం

టీ20 ప్రపంచ కప్‌లో సెమీస్ అవకాశాలను న్యూజిలాండ్ మెరుగుపర్చుకుంది. కొలంబో వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక 107/8 స్కోరుకే పరిమితమైంది. కమిందు మెండిస్ (31), దునిత్ వెల్లలాగె (29) మాత్రమే రాణించారు. వారితోపాటు కుశాల్ మెండిస్ (11), పవన్ రత్నాయకె (10) మినహా.. మరెవరూ రెండంకెల స్కోరు చేయలేదు. రచిన్ రవీంద్ర (4/27) దెబ్బకు శ్రీలంక బ్యాటింగ్ ఆర్డర్ కుదేలైంది. టీ20 ప్రపంచ కప్‌లో సెంచరీ హీరో నిశాంక (0) డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. చరిత్ అసలంక (5), దాసున్ శనక (3), దుషాన్ హేమంత (3) విఫలమయ్యారు. రచిన్‌తోపాటు మ్యాట్ హెన్రీ 2.. సాంట్నర్, ఫిలిప్స్ చెరో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా రచిన్ రవీంద్ర నిలిచాడు.

### సాంట్నర్-కోలే కీలక భాగస్వామ్యం

తొలి 12 ఓవర్ల ఆట చూశాక.. న్యూజిలాండ్ స్కోరు 160+ వస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఎందుకంటే 84 పరుగులకే ఆరు వికెట్లను కోల్పోయిన ఆ జట్టును కెప్టెన్ సాంట్నర్ (47), కోలె మెక్‌కాంచి




(31*) ఆదుకొన్నారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 84 పరుగులు జోడించారు. రచిన్ రవీంద్ర (32), ఫిన్ అలెన్ (23), గ్లెన్ ఫిలిప్స్ (18) ఫర్వాలేదనిపించారు. టిమ్ సీఫెర్ట్ (8), డారిల్ మిచెల్ (3), మార్క్ చాప్‌మన్ (0) నిరాశపరిచారు. శ్రీలంక బౌలర్లలో చమీర 3, తీక్షణ 3, వెల్లలాగె ఒక వికెట్ తీశారు.

### శ్రీలంక నిష్క్రమణ..

వరుసగా రెండు మ్యాచుల్లోనూ ఓటమితో శ్రీలంక టీ20 ప్రపంచ కప్ సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. న్యూజిలాండ్ (3 పాయింట్లు), పాకిస్థాన్ (1 పాయింట్) మధ్యే గ్రూప్ 2 నుంచి రెండో సెమీస్ బెర్తు కోసం పోటీ ఉంది. పాకిస్థాన్ తన చివరి మ్యాచ్‌ను శ్రీలంకతో ఫిబ్రవరి 28న, ఇంగ్లాండ్‌తో న్యూజిలాండ్ ఫిబ్రవరి 27న తలపడనున్నాయి. ఒకవేళ ఇంగ్లాండ్‌పై కివీస్ గెలిస్తే.. పాక్ ఇంటిముఖం పట్టినట్టే. అలా కాకుండా కివీస్ ఓడితే మాత్రం పాక్‌కు కాస్త అవకాశాలు ఉంటాయి. అప్పుడు శ్రీలంకపై మెరుగైన నెట్‌రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంటుంది.

# సూర్య విషయంలో
## అలా చేస్తే మూర్ఖత్వమే : మైకెల్ వాన్

టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 దశ కొనసాగుతోంది. ఇప్పటికే టీమ్‌ఇండియా తన తొలి సూపర్ 8 మ్యాచ్‌లో ఓటమి చవిచూసింది. గురువారం జింబాబ్వేతో తలపడేందుకు చెన్నై వేదికగా తీవ్ర సాధన చేస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఫామ్‌తో లీగ్ స్టేజ్‌లో పరుగులు రాబట్టాడు. మరోసారి అతడి నుంచి భారీ ఇన్నింగ్స్ రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే, ఈ టీ20 ప్రపంచ కప్ ముగిసిన తర్వాత సూర్యకుమార్‌ను కెప్టెన్సీ నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వస్తున్నాయి. కొత్త సారథ్యం వైపు టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ చూస్తోందన్న వ్యాఖ్యలు వినిపించాయి. ఈ క్రమంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. సూర్య విషయంలో అలాంటి నిర్ణయం తీసుకోవద్దని సూచించాడు. "సూర్యకుమార్ యాదవ్ ఓ అద్భుతం. ఇలాంటి జీనియస్ ప్లేయర్‌ను కొనసాగించాలి. టీ20 ప్రపంచ కప్ తర్వాత 'స్కై'ను కాదని మరొక సారథిని తీసుకురావాలనుకోవడం మూర్ఖత్వమే అవుతుంది" అని అన్నాడు.

### తిలక్ స్ట్రైక్‌రేట్‌పై..

"తిలక్ వర్మ స్ట్రైక్‌రేట్‌ను పెంచుకోవాలని చూస్తుంటాడు. అయితే, బ్యాటింగ్ లైనప్‌ను ఓ సారి గమనిస్తే.. విభిన్నమైన కూర్పుతో బరిలోకి దిగుతుంటాం. అందులోనూ నిలకడైన ఆటతీరు ప్రదర్శించడం చాలా ముఖ్యం. కొన్నిసార్లు నిలకడగా ఆడే సమయంలో స్ట్రైక్‌రేట్ మరీ ఎక్కువగా ఉండకపోవచ్చు. కొన్నిసార్లు 130-140 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయడం వల్ల పునాది వేయగలుగుతాడు. ఇదంతా బ్యాటింగ్ లైనప్‌నుబట్టి ఆధారపడి ఉంటుంది" అని పేర్కొన్నాడు.

### అతడు వన్డే ప్లేయర్..

"ఈ ప్రపంచ కప్పే పాకిస్థాన్ క్రికెటర్ బాబర్ అజామ్‌కు చివరి టీ20 టోర్నీ. బాబర్ అజామ్‌ను నేను పొట్టి ఫార్మాట్ ప్లేయర్ అనుకోవడం లేదు. అతడికి వన్డే ఫార్మాట్ చక్కగా నప్పుతుంది. టెస్టుల్లోనూ స్పెషలిస్ట్‌గా మారొచ్చు" అని మైకెల్ వాన్ విశ్లేషించాడు.

# ఈ టీమ్‌ఇండియాకు ఏమైంది?

ఈ పొట్టి ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఆటగాళ్లు గంపగుత్తగా విఫలమవుతున్నారు. సునామీ ఇన్నింగ్స్‌లకు పెట్టింది పేరైన అభిషేక్ శర్మ ఫామ్ కోల్పోయాడు. అతడు పరుగులు చేయడమే ప్రహసనంగా మారింది. ఇషాన్ కిషన్ కొన్ని మెరుపు ఇన్నింగ్స్‌లతో అలరించినా.. నిలకడ లోపిస్తోంది. సూర్యకుమార్ యాదవ్ మొదటి మ్యాచ్‌లో మెరుపులు మెరిపించినా.. తర్వాత వేగం తగ్గింది. భారీ షాట్లతో విరుచుకుపడతాడనుకుంటే.. రింకు సింగ్ నిరాశ పరుస్తున్నాడు. తండ్రి అనారోగ్య కారణాలతో ప్రస్తుతం జట్టుకూ దూరమయ్యాడు. హార్దిక్ పాండ్య తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. ఆసియా కప్ హీరో తిలక్ వర్మ సైతం ప్రపంచకప్‌లో సత్తా చాటలేకపోతున్నాడు.

**లోపాలు బట్టబయలు!**


మెగా టోర్నీకి ముందు దూకుడుగా కనిపించిన భారత జట్టు ప్రస్తుతం దిగాలుగా కనిపిస్తోంది.

**గ్రూప్ స్టేజిలో నాలుగుకు నాలుగు మ్యాచ్‌లు గెలిచినా ఏదో లోటు!**

సూపర్ 8లో దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయంతో ఒక్కసారిగా జట్టులోని లోపాలు బట్టబయలయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఒక్క శివమ్ దూబె (Shivam Dube) తప్ప మిగతా బ్యాటర్లంతా పెవిలియన్‌కు క్యూ కట్టారు.

**వ్యక్తిగత ప్రదర్శనలూ..**

* ఇప్పటివరకు జరిగిన మ్యాచుల్లో ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో టాప్‌టెన్‌లో ఎక్కడో అట్టడుగున టీమ్‌ఇండియాకు చెందిన ఇద్దరు బ్యాటర్లు ఉన్నారు.
* 180 పరుగులతో సూర్యకుమార్ యాదవ్ ఎనిమిది, 176 రన్స్‌తో ఇషాన్ కిషన్ తొమ్మిదో స్థానంలో ఉన్నారు. 158 పరుగులతో 15వ స్థానంలో శివమ్ దూబె ఉన్నాడు.
* ఇక బౌలర్ల జాబితాలో అయితే మరీ ఘోరం. టీమ్‌ఇండియా నుంచి వరుణ్ చక్రవర్తి (Varun Chakaravarthy) ఒక్కడే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఉన్నాడు. అతడు 10 వికెట్లతో 5వ స్థానంలో ఉన్నాడు.
* దీన్ని బట్టి చెప్పొచ్చు.. ఈ పొట్టి ప్రపంచకప్‌లో మన ఆటగాళ్ల ప్రదర్శన ఎలా ఉందో.



# సినిమా

## అవసరమైతే దోశల బండి పెట్టుకుంటా

: నటుడు మహేశ్ విట్టా!



మహేశ్ విట్టా .. చిన్న చిన్న పాత్రలు చేస్తూ ముందుకు వెళుతున్నాడు. కొన్ని సినిమాలలో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు కూడా పడ్డాయి. 'ఐ డ్రీమ్'వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన గురించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించాడు." ఇలాంటి పాత్రలైతేనే చేస్తాను .. ఇంత ఇస్తేనే చేస్తాను అని మొదట డిమాండ్ చేసేవాడిని. అప్పుడు కరెక్టుగానే ఇచ్చారు. ఆ తరువాత ఎంత ఇచ్చినా చేస్తానని చెప్పాను .. అప్పుడు మాత్రం ఎగొట్టారు" అని చెప్పాడు. "జీవితంలో ఒక ఫ్యామిలీ నుంచి ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలసిందే. అప్పుడే ఆ ఫ్యామిలీ బాగుంటుంది. మా తాత .. మా ఫాదర్ రిస్క్ తీసుకోకపోవడం వల్లనే నేను కష్టాలు పడవలసి వస్తోంది. ఇండస్ట్రీలో నన్ను నేను నిరూపించుకోవడానికి నేను ఏదో ఒకటి చేయాలి. ఒకవేళ వర్కౌట్ కాకపోతే ఎలా అనే టెన్షన్ కూడా నాకేమీ లేదు. దోశల బండి పెట్టుకుని బ్రతుకుతాను. ఎందుకంటే దోశల బండి పెట్టుకుని ఇళ్లు కట్టినవాళ్లు నాకు తెలుసు" అని అన్నాడు. "అవకాశాలు వస్తే సంతోషపడతా .. చేజారిపోయినా లైట్ తీసుకుంటా. కెరియర్ .. అవకాశాలు సంగతి అలా ఉంచితే, నేను నా ఫ్యామిలీకి .. ఫ్రెండ్స్ కి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తాను. ఎందుకంటే ఫ్యామిలీకి .. ఫ్రెండ్స్ కి దూరంగా ఉండేవాళ్లే సూసైడ్ చేసుకుంటూ ఉండటాన్ని నేను గమనించాను. అందువలన మన వెనుక ఫ్యామిలీ ఉందనే ఒక బలమైన నమ్మకం మనకి ఎప్పుడూ ఉండాలి" అని తన మనసులోని మాట చెప్పాడు.

## అందగత్తెను పట్టించుకోని అదృష్టం!



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

## సమ్ ఐకానిక్ గోల్డ్



సినిమా రంగాల్లో క్రమంగా తనకంటూ గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి రిద్ధి కుమార్ మరోసారి తన స్టైల్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సహజమైన నటన, హృద్యమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో విభిన్న పాత్రల్లో మెప్పిస్తున్న రిద్ధి.. తాజాగా జరిగిన కార్యక్రమంలో మెటాలిక్ గోల్డ్ దుస్తుల్లో మెరిసింది. హాల్టర్ స్టైల్‌లో రూపొందిన ఈ ఆకర్షణీయమైన అవుట్‌ఫిట్ ఆమె వ్యక్తిత్వానికి మరింత వన్నె తెచ్చింది. సాఫ్ట్ గ్లామ్ మేకప్, స్టేట్‌మెంట్ ఇయర్‌రింగ్స్, స్టైలిష్ అప్‌డోతో ఈ లుక్ పూర్తి స్థాయిలో ఎలిగెన్స్‌ను ప్రతిబింబించింది. ఆత్మవిశ్వాసంతో కూడిన ఆమె హావభావాలు ఈ మొత్తం లుక్‌ను రెడ్ కార్పెట్ క్షణంగా నిలిపాయి. ఈ సందర్భంగా 'సమ్ ఐకానిక్ గోల్డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటోలు ఇప్పుడు ఇన్ స్టాలో వైరల్ గా మారాయి. ప్రతి పబ్లిక్ అపియరెన్స్‌తో నటిగా మాత్రమే కాకుండా ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా తాను ప్రత్యేకమని రిద్ధి కుమార్ మరోసారి నిరూపించింది.

## పొలిటికల్ డ్రామా



తెలుగు చలనచిత్ర పరిశ్రమలోనూ, రాజకీయ వర్గాల్లోనూ సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే హీరోయిన్లలో పూనమ్ కౌర్ ఒకరు. ఆమె సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు తరచూ హాట్ టాపిక్ అవుతుంటాయి. అసలు విషయమేంటో చెప్పకుండా.. ఎవరినో ఉద్దేశిస్తూ పూనమ్‌చేసే ట్వీట్స్ వివాదాస్పదంగా మారుతాయి. తాజాగా ఈ నటి పరోక్షంగా పవన్‌కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ మరో బాంబ్ పేల్చింది. 'మూడు నెలల వయసులోనే విదేశాలకు తీసుకెళ్లి పిల్లలకు బాప్టిజం ఇప్పించి, తన వారసత్వాన్ని ఆర్థోడాక్స్ క్యాథలిక్ క్రైస్తవంలోకి ఎందుకు మార్చారు? హిందువుగా ఉండటం అంటే కేవలం రాజకీయ డ్రామా కోసం ఆ కాస్ట్యూమ్స్ ధరించడమేనా? విదేశాలకు వెళ్లగానే ఆ కాస్ట్యూమ్స్ మారిపోతాయా?' అంటూ తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే పూనమ్ చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. నేరుగా ఎటాక్‌కి దిగారుగా అని ఓ వ్యక్తి రీట్వీట్ చేయగా.. ఇది ఎటాక్ కాదని, తనకు వచ్చిన ఓ డౌట్ మాత్రమేనని పూనమ్ చెప్పుకొచ్చింది.



## క్రేజీ ఆఫర్?



'90స్‌మిడిల్‌క్లాస్ బయోపిక్' మూవీతో యూత్‌లో ఫుల్‌క్రేజ్ తెచ్చుకన్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మౌళి తనూజ్. ఒకప్పుడు డిజిటల్ స్క్రీన్‌పై అలరించిన ఈ యువ నటుడు, ఇప్పుడు వెండితెరపై సంచలనం సృష్టిస్తున్నాడు. సహజనమైన కామెడీ కామెడీ టైమింగ్, చిలిపి డైలాగ్‌డెలివరీతో ఇన్‌స్టంట్‌స్టార్‌డమ్ సంపాదించుకున్నాడు. అయితే మౌళి కెరీర్‌ను ఒక్కసారిగా టర్న్‌చేసింది. లిటిల్ హార్ట్స్ సినిమా మెగా హిట్‌తో.. మీడియం రేంజ్ హీరోల లిస్టులో చేరిపోయాడు. ప్రస్తుతం కొత్త దర్శకులతో పాటు పెద్ద నిర్మాణ సంస్థలు కూడా ఆయనతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయని సినీ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. తాజాగా మౌళి నెక్స్ట్ చిత్రం ఏకంగా పుష్ప 2 మేకర్స్ మైత్రి మూవీ మేకర్స్‌తో లాకయ్యినట్టు తెలుస్తోంది. ఇక ఈ సినిమాని కూడా ఓ కొత్త దర్శకుడు తెరకెక్కించే అవకాశం ఉందట. అయితే దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

## తప్పించుకోవడం కోసమే అలా చేస్తాను : హీరో శ్రీవిష్ణు

- శ్రీవిష్ణు హీరోగా 'విష్ణు విన్యాసం'
- ఈ నెల 27న విడుదలవుతున్న సినిమా
- వినోదమే ప్రధానంగా సాగే కంటెంట్
- ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న శ్రీవిష్ణు
- నిర్మాత గురించి ఆలోచన చేస్తానని వెల్లడి

శ్రీవిష్ణు మంచి అందగాడు .. హ్యాండ్సమ్ హీరో అనే చెప్పాలి. అయితే పూర్తిస్థాయి హాస్య ప్రధానమైన కథలను .. పాత్రలను ఎంచుకుంటూనే ఆయన ముందుకు వెళుతున్నాడు. అలా ఆయన చేసిన సినిమానే 'విష్ణు విన్యాసం'. ఈ కథలో కామెడీ టచ్ ఏ స్థాయిలో ఉంటుందనేది ఈ టైటిల్ చెబుతూనే ఉంది. సుమంత్ నాయుడు నిర్మించిన ఈ సినిమాకి, యదునాథ్ మారుతీరావు దర్శకత్వం వహించాడు. ఈ నెల 27వ తేదీన థియేటర్లకు ఈ సినిమా రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా శ్రీవిష్ణు 'గ్రేట్ ఆంధ్ర'తో మాట్లాడుతూ, 'ఒంగోలు' నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. హీరో మిడిల్ క్లాస్ యువకుడు .. జూనియర్ లెక్చరర్ ఆ పనిచేస్తూ ఉంటాడు. లవ్ అంటూ ఒక అమ్మాయి అతని వెంటపడుతూ ఉంటుంది. అతనికి న్యూమరాలజీపై నమ్మకం ఎక్కువ. అలాంటి హీరో ఎలాంటి చిక్కుల్లో



పడతాడు? ఆ చిక్కుల్లో నుంచి ఎలా బయటపడతాడు? అనేదిమిగతా కథ" అని చెప్పాడు. "ఏ సినిమా చేస్తున్నా నేను నిర్మాత గురించి తప్పకుండా ఆలోచిస్తాను. సాధ్యమైనంత వరకూ బడ్జెట్ దాటకుండా చూసుకుంటాను. అసరమైతే పారితోషికం తగ్గించుకోవడానికి కూడా వెనుకాడను. కథ నాకు బాగా నచ్చితే పారితోషికం లేకుండా చేసిన సినిమాలు కూడా ఉన్నాయి. పారితోషికం కారణంగా నేను ఏ సినిమా వదులుకోలేదు. కథ నచ్చనప్పుడు .. ప్రాజెక్టు చేయడం ఇష్టం లేనప్పుడు పారితోషికం విషయాన్ని గట్టిగా పట్టుకుంటాను అంతే" అని చెప్పాడు.

# ప్రభుత్వ విద్యాలయాలు.... అభివృద్ధికి హేతువులు..

* **పేద విద్యార్థుల అభ్యున్నతి ధ్యేయం**
* **జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్.**





జవహర్ నగర్, ఫిబ్రవరి 25 (భారత్ శక్తి): ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులని పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయమని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష గణితులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం తో పాటు మెలుకువలు పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు, నైపుణ్య శిక్షణతో విద్యను అందిస్తారని నైపుణ్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పెద్దపీట వేస్తారన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే అభ్యసనం ఉత్తమంగా తీర్చిదిద్ద బడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాల పేరిట పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోట శ్రీనాథ్ గుప్తా, గడ్డమీద విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాజా మొయినుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## లైన్స్ క్లబ్స్ రీజియన్ సమావేశం లో
# జోన్ -1 కు అవార్డుల జోరు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారత శక్తి): లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320A ఆధ్వర్యంలో రీజియన్ 7 మీట్ హైదరాబాదులో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో 12 క్లబ్స్ సభ్యులు పాల్గొన్నారు. రీజియన్ చైర్మన్ లయన్ రఘుపతి రెడ్డి గారి అధ్యక్షన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మీట్ లో జోన్ చైర్మన్ లయన్ బుచ్చయ్య గారికి బెస్ట్ జోన్ చైర్మన్ అవార్డు మరియు జోన్ లో ఉన్న నాలుగు క్లబ్స్ కు వివిధ రంగంలో అవార్డులు ఇవ్వడం జరిగింది. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ అధ్యక్షులు లయన్ సుబ్బయ్య కి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ నరేందర్ రెడ్డి , మరియు జిల్లా గవర్నర్ లయన్ మహేందర్ రెడ్డి గారు మరియు పి డి జి లు లయన్ రాజగోపాల్ రెడ్డి , లయన్ చెన్న కిషన్ రెడ్డి గా. లయన్ ప్రభాకర్ , లయన్ రాధాకృష్ణ. లయన్ రఘు.మరియు ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ లైన్ జగన్నని, సెకండ్ డిస్టిక్ గవర్నర్ లయన్ శశికాంత్. పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# యూకే ప్రయాణం.. భారతీయులకు ఈ–వీసా తప్పనిసరి

యూకేలో కొత్త డిజిటల్ వీసా వ్యవస్థ నేటి నుంచి అమల్లోకి వచ్చింది. సంప్రదాయ వీసాల స్థానంలో ఈవీసాలను అందుబాటులోకి తెచ్చారు. యూకేకు వెళ్లే భారతీయులు ఇకమీదట ఈవీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఇమిగ్రేషన్ స్టేటస్‌కు సంబంధించిన షేర్ కోడ్ ఉంటుంది. దీన్ని ఉద్యోగ సంస్థలు, యజమానులు తదితరులతో పంచుకునే అవకాశం కల్పించారు. ఈ కొత్త పద్ధతిలో పేపర్ ఆధారిత వీసా స్టిక్కర్ల స్థానంలో డిజిటల్ వీసాలను అమలు చేయనున్నారు. డిజిటల్ వ్యవస్థ అయినప్పటికీ.. బయోమెట్రిక్ నమోదు కోసం వీసాదారులు దరఖాస్తు కేంద్రానికి వెళ్లాల్సిందే. అయితే, ప్రాసెసింగ్ సమయంలో పాస్‌పోర్టును అక్కడే వదిలి వెళ్లాల్సిన అవసరం మాత్రం ఉండదు. ఈవీసా లేదా ఇతర దస్త్రాలు లేకుంటే విమానయాన సంస్థలు ప్రయాణికులను అడ్డుకునే అవకాశం ఉంటుంది. ఈవీసాను పోగొట్టుకోవడం, తస్కరించడం లేదా మార్పు చేసే అవకాశం ఉండదని, వీసాదారులు ఇమిగ్రేషన్‌ను వేగంగా,




సురక్షితంగా నిర్ధరించుకునే వీలుకలుగుతుందని బ్రిటన్ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుత ఇమిగ్రేషన్ స్థితిలో మార్పులు చేయడం కూడా సాధ్యం కాదన్నారు. బ్రిటన్ సరిహద్దు, ఇమిగ్రేషన్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నవీకరించడంలో భాగంగా ఈవీసా విధానాన్ని గతేడాది ప్రారంభించారు. నేటి నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చింది.

## పర్సనల్ టూర్ కోసం 50 మంది సిబ్బంది
# BSNL డైరెక్టర్ తీరుపై కేంద్రం సీరియస్

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL) సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్‌పై కేంద్రం సీరియస్ అయింది. తన ప్రయాగ్‌రాజ్ పర్యటన ఏర్పాట్ల కోసం చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ ప్రవర్తన ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తీవ్రంగా స్పందించారు. అధికారి ఇచ్చిన వివరణ ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

**ఈ టూర్ వివాదం ఏంటంటే..?**

వివేక్ బంజల్ ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆ సమయంలో 21 పనులు చేసేందుకు 50 మంది



బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని డిప్యూటీ మేనేజర్ లెవెల్ ఆఫీస్ నుంచి ఆదేశాలు వచ్చాయి. ఆ సిబ్బంది రైల్వేస్టేషన్‌లో ఆయన దిగగానే స్వాగతం పలకాలి. ఆలయ సందర్శనలు, బోట్ రైడ్స్‌ను సమన్వయం చేసుకోవాలి. టవల్స్, అండర్‌గార్మెంట్లు, నూనె, దువ్వెన వంటి వాటితో 'స్నాన్' కిట్స్ సిద్ధం చేయాలి. మతపరమైన కార్యకలాపాల కోసం రవాణా సౌకర్యాలు చూసుకోవాలి. ఫొటోలు తీయాలి. అలాగే ప్రయాణం కోసం ఏర్పాటుచేసిన వాహనాల్లో వాటర్ బాటిల్స్, చాక్లెట్లు, స్నాక్స్ ఉండేలా చూడాలి. ఈ విస్తృత సన్నాహాలకు సంబంధించిన ఆర్డర్ ఆన్‌లైన్‌లో వెలుగులోకి రావడంతో తీవ్ర వివాదమైంది. వనరుల దుర్వినియోగంపై నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారం కేంద్రం దృష్టికి చేరడంతో ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని బంజల్‌ను ఆదేశించింది. ఈ ప్రవర్తన నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుందని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.



## ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి
# చెత్త సేకరించాలి

* **నగరంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తనిఖీలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (భారతశక్తి): గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం ఉదయం జోనల్ కమిషనర్ రవి కిరణ్‌తో కలిసి ఇందిరా పార్క్, గాంధీ నగర్ నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఆయన పాదయాత్ర చేస్తూ క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పరిస్థితులను తనిఖీ చేశారు.

**క్షేత్రస్థాయిలో తనిఖీలు'**

తనిఖీల్లో భాగంగా సురభి పార్క్, పి అండ్ టి కాలనీ, గాంధీ నగర్ డివిజన్, కవాడిగూడ మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ప్రధానంగా:

* స్వచ్ఛ ఆటోల హాజరు: క్షేత్రస్థాయిలో స్వచ్ఛ ఆటోలు ఎన్ని వస్తున్నాయి? సిబ్బంది హాజరు ఎలా ఉంది? అన్న అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
* పారిశుద్ధ్య పనులు: రెగ్యులర్ స్వీపింగ్ పనులు, రోడ్ల శుభ్రతను పర్యవేక్షించారు.

**అధికారులకు ఆదేశాలు**

నగరంలో ఎక్కడా చెత్త నిల్వలు ఉండకూడదని,




ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. "ప్రతి రోజూ తప్పనిసరిగా డోర్‌టుడోర్ (ఇంటింటికీ వెళ్లి) చెత్త సేకరణ చేపట్టాలి. ఇందులో ఎలాంటి అలసత్వం వహించకూడదు. డిప్యూటీ కమిషనర్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈఈలు, ఏఈలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి." అని కమిషనర్ స్పష్టం చేశారు.

**పరిశుభ్ర నగరంపై ఫోకస్:**

ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలు, పార్కులు, ప్రధాన రహదారులు మరియు జంక్షన్లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్‌ను పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

# ఎయిర్ అంబులెన్స్ క్రాష్.. దానిలో బ్లాక్‌బాక్స్ లేదా..?

ఝార్ఖండ్‌లో ఎయిర్ అంబులెన్స్ కూలిపోయిన ఘటనలో ఓ కొత్తకోణం వెలుగు చూసింది. దానిలో బ్లాక్‌బాక్స్ లేదని తెలుస్తోంది. దీంతో ప్రమాద కారణాన్ని తెలుసుకోవడం దర్యాప్తు అధికారులకు సవాలుగా మారనుంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. విమానం బరువు 5,700 కిలోల కంటే తక్కువ ఉండటంతో దానిలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్ లేవు. పౌర విమానయాన నిబంధనల ప్రకారం ఈ బరువు కంటే తక్కువ ఉన్న విమానాల్లో వాటి అవసరం లేదు. ఈనేపథ్యంలో ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌తో పైలట్ జరిపిన కమ్యూనికేషన్ రికార్డుల ఆధారంగానే ఇప్పుడు దర్యాప్తు చేయాల్సిఉంటుంది. అలాగే శిథిలాల విశ్లేషణ,



ప్రత్యక్ష సాక్షుల కథనాలు విచారణకు కీలకంగా మారనున్నాయి. బ్లాక్‌బాక్స్ (Black box) లో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్), రెండోది కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్). డీఎఫ్‌డీఆర్.. కీలక పరికరాలైన ఫ్లాప్‌లు, ఎలివేటర్, రడ్డర్ స్థితిగతులతోపాటు విమానం ఎంత ఎత్తులో ఉంది, గాలి వేగం ఎంత, ఇంజిన్ పనితీరు ఎలా ఉంది వంటి సమాచారాన్ని నమోదు చేస్తుంది. సీవీఆర్ అనేది ఒక మల్టీ ట్రాక్ రికార్డరు. ఇది కాక్‌పిట్ నుంచి వెలువడిన ప్రతి శబ్దాన్నీ నిరంతరం రికార్డు చేస్తూనే ఉంటుంది.

# అక్కడ ట్యాక్సీడ్రైవర్ కావాలంటే.. ఐఏఎస్ కన్నా ఎక్కువ చదవాలి!

సివిల్ సర్వీసెస్.. ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటి. ఇందులో ఉత్తీర్ణులు కావాలంటే అన్ని సబ్జెక్టులూ చదవాల్సిందే. సదరు అభ్యర్థులకు అన్ని విషయాలపై పరిజ్ఞానం ఉండాల్సిందే. కానీ, ఒక నగరంలో ట్యాక్సీ డ్రైవర్ అర్హత పరీక్షలో నెగ్గాలంటే కనీసం 25 వేల వీధులను, ల్యాండ్‌మార్క్‌లను గుర్తు పెట్టుకోవాలి. అయితే, కొన్ని నెలల్లో ఇది సాధ్యం కాదు. సంవత్సరాల తరబడి అధ్యయనం చేయాలి. డ్రైవింగ్‌లో చాకచక్యం ఉండాలి. ఇంతకీ ఆ నగరమేంటో తెలుసా..? బ్రిటన్ రాజధాని లండన్..!

**పద్మవ్యూహం కన్నా ఎక్కువే..**

లండన్ నగరం ఈ నాటిది కాదు. రోమన్ కాలం కన్నా ముందునుంచి మనుగడలో ఉంది. అప్పటి నుంచే మహానగరంగా రూపుదిద్దుకుంది. కాల ప్రవాహంలో వచ్చిన పాలకులు అనేక నిర్మాణాలను కొనసాగించారు. దీంతో నగరం



నలు దిశలా విస్తరించింది. 20వ శతాబ్దంలో ఆటోమొబైల్స్ వచ్చిన అనంతరం ట్యాక్సీలూ వచ్చాయి. అయితే, ఇంత మహానగరంలో దాదాపు 25 వేలకు పైగా వీధులు, ప్రాంతాలు ఉన్నాయి. దీంతో దాదాపు 160 ఏళ్ల కిందటే ఈ పరీక్ష విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.